క్లుప్తంగా

చిరుధాన్యాల సాగుతో ఆదాయం



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ

గండేపల్లి: చిరుధాన్యాల సాగుతో రైతులకు ఆదాయంతోపాటు మంచి ఆరోగ్యకర దిగుబడి లభిస్తుందని వ్యవసాయాధికారి ఎ.సద్గురు మూర్తి అన్నారు. కె.గోపాలపురంలో మంగళ వారం ఆయన చిరుధాన్యాల సాగుపై రైతు లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ చిరుధాన్యాల సాగు విస్తీ రణ పెంచేందుకు ప్రభుత్వం 50 శాతం రాయి తీపై విత్తనాలు అందజేస్తుందన్నారు. సాగులో రైతులు మెళకువలు పాటించేలా ప్రభుత్వమే చర్యలు తీసుకుని పంటనూ కొనుగోలు చేస్తుం దన్నారు. మెరక, మూడు సంవత్సరాల వయ స్సులోపు పామాయిల్ తోటల్లో రాగులు, కొర్రలు తదితర చిరుధాన్యాలు సాగు చేసి అధిక దిగుబడి పొందవచ్చన్నారు. అర్హులైన కౌలు రైతులు కౌలు కార్డు పొంది ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పొందాల న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామాంజ నేయులు, వీఏఏ అలీషా, వీహెచ్ఏ కనకయ్య, రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ వెంకట్రావు

తుని: ప్రస్తుతం సీజన్‌లో వ్యాధులు సోకే అవ కాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు సూచించారు. మంగళవారం పట్టణ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, వసతిగృ హల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. పరిసరాల శుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థు లకు వివరించారు. దోమల నియంత్రణ కోసం కళాశాల, వసతిగృహల గదుల్లో ఏసీఎం లిక్వి డ్‌ను స్ప్రే చేశారు. వర్షాకాలం ముగిసే వరకూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజా ఆరోగ్య శాఖాధికారి శేఖర్, మలేరియా శాఖకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తాం

ఏలేశ్వరం: ప్రతి ఎకరాకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందిస్తామని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. మండలంలోని ఏలేశ్వరం, లింగంపర్తి, భద్రవరంలలో తిమ్మరాజు చెరువు పంటకాలు వలో పూడికతీత పనులను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చర్యలు చేపడుతున్నామ న్నారు. సాగునీరు సక్రమంగా అందేందుకు పం టకాలువలో పూడికతీత పనులు ప్రారంభించామ న్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వరుపుల తమ్మయ్యబాబు, పెంటకోట మోహన్, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, మున్సిపల్ కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వామి, అలమండ చలమయ్య పాల్గొన్నారు.

ఏలేరుకు గోదావరి జలాలు



పథకం వద్ద స్విచ్ ఆన్ చేసిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, సత్యప్రభ తదితరులు

జగ్గంపేట: రామవరం వద్ద ఉన్న పురుషోత్తప ట్నం పేజ్–2 పథకం నుంచి ఏలేరుకు గోదావరి జలాలను విడుదల చేశారు. మంగళ వారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ, పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జీ శ్రీనివాస్ స్విచ్ ఆన్ చేసి పథకం నుంచి సాగునీటి విడుదలను ప్రారంభించారు. ఏలేరులో నీటి సామర్థ్యాన్ని పెంచి రైతులందరికీ సాగునీరు అందిస్తామని జ్యోతుల నెహ్రూ అన్నారు.

పార్కుల్లో ఆరోగ్యకారక మొక్కలు

కాకినాడ రూరల్: పార్కుల్లో సందర్శకుల ఆరోగ్యం పెంచే దిశగా ఆరోగ్యకరమైన మొక్కలు పెంచాల్సి ఉందని జిల్లా అటవీ శాఖ అధికారి భరణి పేర్కొన్నారు. కాకినాడ 1వ డివిజన్ పరిధిలోని రమణయ్యపేట బోట్‌క్లబ్ పార్కును మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు తదితరులతో ఆమె సందర్శించారు. పార్కులో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పెంచాల్సిన మొక్కల గురించి వారు చర్చించారు. భరణి మాట్లా డుతూ పర్యావరణ సమతుల్యతకు మొక్కలు దోహదపడతాయన్నారు. మొక్కల వల్ల ఆక్సి జన్ శాతం పెరిగి కాలుష్యం తగ్గుతుందన్నారు. ఉద్యానవనాలలో కాలుష్య కారక మొక్కలు వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. వాటిని తొలగించి వాటి స్థానే ఆరోగ్యాన్ని ఇచ్చే మొక్కలు నాటేందుకు అటవీ శాఖ సహకరి స్తుందన్నారు.

టీకాలతో సంపూర్ణ ఆరోగ్యం

- గర్భిణులు, చిన్నారులకు టీకాలు తప్పనిసరి
- ప్రతి శని, ఆదివారాల్లో ఉచితంగా మందులు
- ప్రభుత్వాసుపత్రుల్లో సరిపడా నిల్వలు

ప్రత్తిపాడు రూరల్: వ్యాధుల నుంచి జీవితాంతం రక్షణ పొందాలంటే వ్యాధి నిరోధక టీకాలు తప్పని సరిగా వేయించాలి. గర్భిణులు నుంచి అప్పుడే పుట్టిన చిన్నారుల వరకూ ప్రభుత్వం సూచించిన సమయాల్లో ఆయా టీకాలు, వ్యాక్సిన్లు వేయిస్తే వ్యాధులు దరిచేరకుండా ఉంటాయి. జీవితాంతం ఆరోగ్యకరమైన జీవనం సాగించాలంటే తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలి. అయితే చాలా మంది, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు టీకాలపై సరైన అవగాహన లేదు. దీంతో వివిధ రకాల వ్యాధులకు గురవుతూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. వైద్యం చేయించుకునేం దుకు ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రభుత్వం ఉచి తంగా అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వైద్యులు సూచిస్తు న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రు ల్లోనూ ప్రతి శని, బుధవారాల్లో గర్భిణులు, చిన్నారులకు ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారు. తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాల పరి ధిలో 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ) పరిధిలో ఈ కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు.



రాచపల్లిలో చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

వ్యాక్సిన్ వేసేది ఇలా

- గర్భిణిగా నిర్ధారణ అయిన మూడు నెలలు తర్వాత టీటీ ఇంజక్షన్ వేయాలి. నెల రోజుల వ్యవధిలో మరో టీటీ ఇంజక్షన్ వేయాలి. వీటితో పాటు ఐరన్, ఫోలిక్, కాల్షియం ట్యాబ్లెట్లు తీసుకోవాలి. ప్రసవం అనంతరం ఐరన్ టాబ్లెట్స్ అందజేస్తారు.
- అప్పుడే పుట్టిన చిన్నారికి 24 గంటల వ్యవధిలో పోలియో చుక్కలు, హెపటైటిస్–బీ డోసు వేయించాలి. దీనివల్ల పోలియో, పచ్చ కామెర్ల వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది.
- 14 రోజుల వ్యవధిలో క్షయ రాకుండా బీసీజీ టీకా వేయించాలి.
- ఆరు, 14 వారాల్లో ఐపీవీ చుక్కలు వేయిం చాలి. వీటితో పాటు ఆరు, 10, 14 వారాల వ్యవ ధిలో పోలియో చుక్కలు, పెంటా వాలెంట్ వేయించాలి. వీటి వల్ల కోరింత దగ్గు, కంఠసర్పి, ధనుర్వాతం, మెదడువాపు, పచ్చకామెర్లు వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడుకోవచ్చు.
- తొమ్మిది నెలల నుంచి 12 నెలల వ్యవధిలో తట్టు వ్యాధి రాకుండా మీజిల్స్, కంటి, చర్మ వ్యాధులు రాకుండా విటమిన్–ఏ చుక్కలు వేయించాలి.
- 16 నెలల నుంచి 24 నెలల వ్యవధిలో బూస్టర్ డోసు టీపీటీ, మీజిల్స్, విటమిన్–ఏ ఓపీని వేయించాలి.
- ఐదేళ్లు పూర్తయిన తర్వాత డీపీటీ డోసు వేయించాలి.
- 10, 16 సంవత్సరాలు పూర్తయితే టిటనస్ టెక్సాయిడ్ (టీటీ) వేయించాలి.
- తొమ్మిది నెలల నుంచి ఐదేళ్ల వయస్సు వరకూ ప్రతి ఆరు నెలలకు ఒక సారి విటమిన్–ఏ చుక్కలు మొత్తం తొమ్మిది డోసులు వేయించాలి.

టీకాలు తప్పనిసరి



గర్భిణులు, చిన్నారులకు. నిర్దేశించిన సమయంలో వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలి. వీటివల్ల ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులను కాపా డుకోవచ్చు. గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఈ టీకాలపై తమ సిబ్బంది ద్వారా నిరంతరం అవగాహన కల్పి స్తున్నాం. మాతాశిశు రక్షణకు కృషి చేస్తున్నాం.

– ఆర్ఆర్ పవన్ కుమార్, పీహెచ్‌సీ వైద్యాధికారి, రాచపల్లి, ప్రత్తిపాడు మండలం

పాడిరైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

రౌతులపూడి: పాడిరైతులు ఆర్థికంగా అభివృద్ధి చెం దాలని మండల పశువైద్యాధికారి ముద్రగడ వీర్రా ఘవరావు అన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా బలరామపురంలో మంగళవారం పాడిరై తులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవే శపెట్టిందన్నారు. దీనిలో భాగంగానే మండల వ్యాప్తంగా పశుగ్రాస ఉత్సవాలను బలరామపురం లో శ్రీకారం చుట్టామన్నారు. పశుగ్రాసాల ప్రాము ఖ్యం, పాడిరైతులు తీసుకునే వివిధ రకాల యాజమాన్య పద్ధతుల అవగాహన కల్పించారు. మండలంలోని సుమారు 64 మంది పాడిరైతులు, పశుసంవర్ధకశాఖ శంఖవరం ఏడీ మనోజ్, డా.విభ, రైతుసేవా కేంద్రం సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

219 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు

రౌతులపూడి: ప్రధానమంత్రి మాతృత్వ సురక్షా అభియాన్ పథకంలో భాగంగా స్థానిక సీహెచ్‌సీలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన 210 మంది గర్భిణు లకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించి మం దులు అందజేశారు. సీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి జానకీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో గైనకాలజిస్టు వైద్యురాలు సునీత, ఇతర వైద్యులు గర్భిణులకు పరీక్షలు నిర్వహించి పలు జాగ్రత్తలు, సూచనలు చేశారు. అనంతరం దూర ప్రాంతాల నుంచి వచ్చిన గర్భిణులకు ఒక దాత సహకారంతో భోజనాలు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా వనరుల కేంద్రం సందర్శన

తుని రూరల్: భవిత కేంద్రంలో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించాలని సమగ్ర శిక్ష రాష్ట్ర ఐఈ కన్సల్టెంట్ నరసింహం అన్నారు. మంగళ వారం కాకినాడ జిల్లా సమగ్ర శిక్ష ఐఈ కోఆర్డినే టర్, సీఎంఓ చామంతి నాగేశ్వరరావుతో కలసి తుని మండల విద్యా వనరుల కేంద్రాన్ని, భవిత కేంద్రాన్ని, స్టూడెంట్ కిట్లు, స్టాక్ పాయింట్‌ను సందర్శించారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులకు కనీస సదుపాయాలు కల్పించా లన్నారు. చేరికలను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు అదనంగా కావలసి పరికరాల వివ రాలను సేకరించారు. అనంతరం తుని బ్యాంకు కాలనీలో మున్సిపల్ ఉన్నత పాఠశాలను సం దర్శించి విద్యా ప్రమాణాలు, తరగతులు జరుగు తున్న తీరును పరిశీలించారు. ఎంఈఓ ఎ.రామకృ ష్ణ, ఐఈఆర్‌పీలు పాల్గొన్నారు.



తుని విద్యా వనరుల కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న నరసింహం

లింగాకర్షణ బుట్టలతో గులాబీ పురుగుల నివారణ



టి.తిమ్మాపురంలో పత్తి పంటను పరిశీలిస్తున్న ఏరువాక శాస్త్రవేత్తలు

తుని రూరల్: పత్తిలో గులాబి పురుగులు నివారణకు లింగాకర్షణ బుట్టలు సత్ఫలితాలిస్తున్నాయని ఏరు వాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్.దయాకర్, డాక్టర్ ఏఎస్ఆర్.శర్మ అన్నారు. మంగళవారం మం డలంలోని టి.తిమ్మాపురం, తేటగుంట గ్రామాల పరిధిలో పత్తి చేలను రైతులతో కలసి శాస్త్రవేత్తలు పరిశీలించారు. గులాబీ రంగు పురుగులు ఆశించే అవకాశం ఉందని, రైతులు సకాలంలో గుర్తించి లిం గ ఆకర్షణ బుట్టలను ఏర్పాటు చేయాలన్నారు. బం తి తదితర అంతర పంటలు సాగుతోనూ పురుగు లను నివారించు కోవచ్చన్నారు. రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పత్తిపంటలో చీడ పీడలను నివారించుకోవాలన్నారు. వీఏఏలు భవా నీ, సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు రూరల్: లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గులాబీ పురుగులు నివారించ వచ్చనని ఏరువాక కేంద్రం పెద్దాపురం శాస్త్రవేత్తలు డాక్టర్ దయాకర్ డాక్టర్ శర్మ అన్నారు. మండలం లోని ధర్మవరంలో పత్తి పంటను వ్యవసాయశాఖ శాస్త్ర వేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్ర వేత్తలు పత్తిలో వచ్చే వివిధ రకాల వ్యాధులు వాటి నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు. అనంతరం డాక్టర్ శర్మ మాట్లాడుతూ గులాబి పురుగు వల్ల పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లు తుందన్నారు. ఫలితంగా పంట దిగుబడి తగ్గిపోవ డంతో రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. గులాబీ పురుగు నివారణకు ఎకరానికి నాలుగు నుంచి ఐదు లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. డాక్టర్ దయాకర్ మాట్లా డుతూ రసం పీల్చు పురుగుల నివారణకు సంబం ధించి మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలీటర్లు కామెం ట్ 0.6 గ్రామ్స్ థయోమిజథోక్సాం 0.2 గ్రామ్స్ రెండు మిల్లీలీటర్లు పిచికారీ చేయాలని తెలియజే శారు. కార్యక్రమంలో రైతులు, వీఏఏ వంశీ తదిత రులు పాల్గొన్నారు.



ధర్మవరంలో పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

కార్మికుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

జగ్గంపేట: భవన నిర్మాణ కార్మికులకు గతంలో రద్దు చేసిన సంక్షేమ నిధిని తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని భారత కార్మిక సంఘాల సమై ఖ్య డిమాండ్ చేసింది. స్థానిక స్టాలిన్ భవనంలో పెద్దాపురం డివిజన్ కమిటీ సమావేశం వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుకొండ శ్రీనివాస్ అధ్యక్షతన మంగళ వారం నిర్వహించారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక సంఘాలను రద్దు చేసి నాలుగు కోడ్లుగా చేయడం వల్ల కార్మి కులకు అనేక ప్రయోజనాలు కోల్పోయారని అన్నారు. ఈ మధ్య జరిగిన అల్ట్రాటెక్ సిమెంట్ కం పెనీలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.50 లక్షల నష్ట పరిహారం ఇవ్వాల ని, మృతుడు కుటుంబంలో ఒక వ్యక్తికి ఉద్యోగం ఇవ్వాలని, గాయపడిన వారికి రూ.25లక్షలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని సమావేశంలో కమిటీ తీర్మానం చేసింది. ఈ డిమాండ్లు నెరవేర్చక పోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ సమావేశంలో డివిజన్ కమిటీ సభ్యులు ఎస్.వరదరాజు, ఎం.రాజు, ఎ.కృ ష్ణ, వి.భీమాశంకర్, వి.చిట్టిబాబు, కె.లక్ష్మి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో పెరుగుతున్న ఓపీ

గోకవరం: సీజనల్ వ్యాధులతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీ శాతం రోజురోజుకు పెరుగుతుం దని ప్రధాన వైద్యురాలు వనజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోకవరంలో ప్రభుత్వ ఆసు పత్రి ప్రారంభం నుంచి ఎప్పుడు లేని విధంగా మం గళవారం సుమారు 440 మంది రోగులు వైద్యం అం దించామన్నారు. పెరుగుతున్న రోగుల దృష్ట్యా ఆర్థో పెడిక్ వైద్యుడు ప్రదీప్ సుందర్‌ను రెండు రోజులు ఆసుపత్రికి వచ్చేలా నియమించాలని ప్రజలు కోరు తున్నారు. కార్యక్రమంలో వైద్యులు ఝాన్సీరాణి, రామలక్ష్మి, భార్గవి, వైద్య సిబ్బంది ఉన్నారు.



రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు ప్రదీప్ సుందర్

పర్యావరణ హితంగా చవితిని జరుపుకొందాం

గండేపల్లి: పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ రానున్న విజాయక చవితి పండగను నిర్వహించుకో వాలని జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత, శారదా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు తోట కూర గంగాధర్ అన్నారు. సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచ నలు సర్వత్రా హర్షణీయమన్నారు. ప్లాస్టిక్‌వస్తువుల వినియోగం తగ్గించేలా ప్రజలకు అవగాహన కల్పిం చాలని అధికారులకు సూచించడం ఆనందంగా ఉం దన్నారు. రానున్న వినాయక చవితి పండగలో మట్టి వినాయకుడిని పూజించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ గ్రంథాలయ అధికా రులు కె.అశోక్ కుమార్, సమితి సభ్యులు పి.సత్యనా రయణ రెడ్డి, జి.ప్రకాశరావు, పున్నం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు మానాలి

జగ్గంపేట: కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధాల నాలను మానుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) డిమాండ్ చేసింది. జగ్గం పేట షాదిఖానాలో మంగళవారం ఐఎఫ్‌టీయూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీపీఐ (ఎంఎల్) న్యూడెమక్రసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాలల్లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేసే పనులు కాకుండా పెట్టుబడిదారులను పెంచేవిగా కనిపిస్తున్నాయన్నారు. అమలు చేసిన మూడు క్రిమినల్ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్య దర్శులుగా ఎం.ఏసు, ఆర్.మోహన్‌లను ఏకగ్రీవం గా ఎన్నుకొన్నారు.

వన సంరక్షణ అందరి బాధ్యత



తుని కత్రాళ్ల కొండ వద్ద మొక్క నాటుతున్న భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులు

తుని: పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కల పెంపకం చేపట్టాలని భారత్ వికాస్ పరి షత్ సంపర్క్ ప్రముఖ్ ఆంజేయ ప్రసాద్ కోరారు. మంగళవారం భారత్ వికాస్ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక కత్రాళ్ల కొండ వద్ద మొక్కలను నాటారు. పర్యావరణ కోసం భారత్ వికాస్ పరిషత్ చేపట్టిన కార్యక్రమంలో ప్రజలు భాగ స్వాములుకావాలన్నారు. భారత్ వికాస్ పరి షత్ ప్రతినిధులు చదరం శివాజీ, వేణుగోపాల స్వామి, లక్ష్మణాచార్యులు, నెల్లిపూడి రాజబాబు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు భోజనం

కోటనందూరు: ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్(పీఎంఎస్ఎంఏ) కార్యక్రమంలో భాగం గా స్థానిక పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు చేయించుకో డానికి వచ్చిన గర్భిణులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం టీడీపీ నేత వెలగా వెంకట కృష్ణారావు ఆర్థిక సాయంతో సమకూర్చిన పౌష్టికాహారాన్ని దాత తండ్రి వెలగా రంగనాయ కులు చేతుల మీదుగా గర్భిణులకు అందజేశారు. పీహెచ్‌సీకి సెలైన్ బాటిళ్ల అమర్చే నాలుగు స్టాండు లకు బహూకరించారు. ఈ కార్యక్రమకంలో టీడీపీ నాయకులు బోడపాటి సత్తిబాబు, అంకంరెడ్డి సత్య నారాయణ, షేక్ మీరాబాయి, పల్లా రామకృష్ణ, పల్లా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

జగ్గంపేట: వాహనాలు నడిపేటప్పుడు విద్యార్థులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జగ్గంపేట ఇన్‌చా ర్జి ఎస్సై కె.బలరాం అన్నారు. జగ్గంపేటలో అక్షర డిగ్రీ కళాశాలలో హెల్మెట్ వినియోగంపై విద్యార్థులకు అవ గాహన కల్పించారు. ప్రమాదాలు జరిగే తీరు, హెల్మెట్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు.

ఖరీఫ్‌లో బెంగాలీ నాట్లు మేలు

- స్థానిక రైతు కూలీలకు శిక్షణ అవసరం



సుంకర బుల్లిబాబు, ఏడీఏ, తుని

తుని రూరల్: ఖరీఫ్‌లో బెం గాలి నాట్లు మేలని వ్యవ సాయ సహాయక సంచాల కులు సుంకర బుల్లిబాబు అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో కలసిని విలేకర్లతో ఆయన మాట్లాడారు. స్వల్పకాలం వరినారుతో వరుస క్రమం లో బెంగాలీలు నాట్లు వేస్తున్నారన్నారు. దీనివల్ల అధికంగా పిలకలు రావడంతో పాటు తక్కువ నారుతో నాట్లు పూర్తవుతాయన్నారు. ముదురు నారు వేసే సాంప్రదాయాన్ని రైతులు విడనాడాల న్నారు. బెంగాలీలు నాట్లు వేసే పద్ధతిపై స్థానిక రైతు కూలీలకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకువె ళ్లినట్టు ఏడీఏ బుల్లిబాబు తెలిపారు. బెంగాలీ నాట్లతో పైరుకు పుష్కలంగా గాలి, వెలుతురు సోకి పురుగులు, తెగుళ్లు, దోమలు నివారించవచ్చన్నారు. సాధారణ పద్ధతిలో ఎకరాకు నాటే నారును బెంగా లీల విధానంలో మూడు ఎకరాలకు సరిపోతుంద న్నారు. 35 నుంచి 40 బస్తాల దిగుబడి లభిస్తుంద న్నారు. ఈ సంవత్సరం మెట్ట ప్రాంతంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడంలేదన్నారు. అదును పదును చూసి ఖరీఫ్ నాట్లు వేయాలని రైతులకు సూచించారు. ఆరుతడిగా రాగులు సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, 50శాతం రాయితీపై విత్తనాలు అందిస్తున్నామన్నారు. సబ్‌డివిజన్‌లో ఐదు వందల ఎకరాల్లో రాగులు సాగు లక్ష్య మన్నారు. పత్తిపైర్లలో రైతులు అంతర పంటలు సాగు చేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం లభి స్తుందన్నారు. సేకరించిన మట్టి నమూనాల భూసార పరీక్షలు జరుగుతున్నట్లు తెలిపారు. ఫలి తాలు వచ్చిన తర్వాత లోపాల సవరణకు చర్యలు తీసుకుంటామన్నారు. కౌలుదారులకు సీసీఆర్‌సీ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

లయన్స్ సేవలు మరింత విస్తృతం

ఏలేశ్వరం: లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేయనున్నట్లు లయన్స్ వైస్ గవర్నర్ కె.వి. సుబ్బరాజు అన్నారు. పట్టణంలో మంగళవారం లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైస్ గవర్నర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్‌ల ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సమాజహితం కోసం క్లబ్‌లు పనిచేస్తున్నాయన్నారు. నూతన కార్యవర్గం లయన్స్ సేవలు మరింత పెంచాల న్నారు. అనంతరం పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతిని ధులు డీవీఎస్ రాజు, వై.రామకృష్ణ, పీఈ భర ద్వాజ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా అనసూరి నాగేశ్వరరావు, కార్యదర్శిగా వూర రాజబాబు, కోశాధికారిగా కప్పల నాగభూషణం, సభ్యులుగా జ్యోతుల నాగస త్యశ్రీనివాస్, అలమండ దుర్గావెంకటప్రసాద్, గోపాలకృష్ణ, నడిమింటి ప్రసాద్, తాళ్లూరి గొల్లాజీరావు, కనకవిజయ్, శ్రీనివాస చక్రవర్తి ఎన్నుకున్నారు.



పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న లయన్స్ ప్రతినిధులు

సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

కిర్లంపూడి: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశపు హాలులో ఎంపీపీ తోట రవి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలో ఇప్పటివరకు జరిగిన, జరగవలసిన అభివృద్ధి పను లపై శాఖల వారీగా అధికారులతో సమీక్షించారు. ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను సభ ముం దుకు తీసుకొచ్చారు. తొలిత స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మహేంద్రాడ శ్రీలత ఆధ్వ ర్యంలో వార్డుమెంబర్లు, కూటమి సభ్యులు కలిసి పూలమాల, సాల్వాతో నెహ్రూని ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తోట గాంధీ, ఎంపీడీఓ బడే రాజేశ్వరరావు, చదరం చంటి, తోట నవీన్, కుర్ల చినబాబు, తూము కుమార్ ఎం పీటీసీలు, సర్పంచులు తదితరులు ఉన్నారు.

ఎరువుల షాపుల్లో విజిలెన్స్ తనిఖీలు



బెండపూడిలో ఎరువుల షాపుల తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు



గోకవరంలోని ఎరువుల షాపుల తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

తొండంగి: ఎరువులు, పురుగు మందుల విక్రయాలలో నిబంధనలను అతిక్రమించిన షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ అడిష నల్ డైరెక్టర్ కె.త్రినాథ్‌స్వామి, విజిలెన్స్ ఐవోపీడీ వీవీ సతీష్ కుమార్ హెచ్చరించారు. బెండపూడిలోని ఎరు వుల షాపుల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఎరువుల బస్తాల నిల్వలు, వాటికి సంబంధించిన రికార్డులు, పురుగు మందుల విక్రయాలకు సంబంధిం చిన బిల్లు పుస్తకాలు, స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. రైతులకు ఎరువులు, పురుగు మందులను విక్రయిస్తే కచ్చితంగా బిల్లులు ఇవ్వాలన్నారు. ఎరువుల బస్తాల తూకాల్లో అవకతవకలు ఉండరాదన్నారు. వారి వెంట మండల వ్యవసాయశాఖ అధికారి నరసింహం ఉన్నారు.

శంఖవరం: ఎరువులు, పురుగు మందుల దుకా ణాలపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిం చారు. కత్తిపూడిలో దుకాణాలను మంగళవారం వ్యవసాయశాఖ శ్రీకాకుళం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎఫ్‌టీసీ త్రినాథస్వామి, విజిలెన్స్ సీఐ సతీ ష్‌కుమార్ తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణదా రులు ఎరువులు, పురుగుమందులను ఎమ్మార్పీకే విక్రయించాలన్నారు. ధర పట్టికను దుకాణం ముందు ప్రదర్శించాలన్నారు. తూకంలో తేడా వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి పి.గాంధీ, సిబ్బంది పాల్గొన్నారు.

గోకవరం: మండల పరిధిలోని ఎరువులు, విత్త నాల షాపులలో మంగళవారం విజిలెన్స్, ఎన్ఫో ర్స్‌మెంట్ అధికారులు మనోహరరావు, సీఐ సిం హాచలం, ఏడీ మల్లికార్జునరావు తనిఖీలు నిర్వహించారు. పలు ఎరువుల దుకాణాల్లో రికా ర్డులు, గొడౌన్‌లోని ఎరువులు, విత్తనాల నిల్వలను పరిశీలించారు. ప్రతి రైతుకు కనబడే విధంగా ఎరువులు, విత్తనాల ధరలతో కూడిన పట్టికను ఏర్పాటు చేయలన్నారు. ఏఓ శివశ్రీని వాస్ తదితరులు ఉన్నారు.